కాస్మోపాలిటన్ కాలనీ కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు రుద్ర నరసింహ — ఉపాధ్యక్షుడు శ్రీకాంత్

మన్సూరాబాద్, మే 19: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని కాస్మోపాలిటన్ కాలనీ సంక్షేమ సంఘం సమావేశాన్ని కాలనీలో నిర్వహించి ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రుద్ర నరసింహ, ఉపాధ్యక్షుడిగా యుగంధర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా శ్రీకాం త్ గిరిజాల, కోశాధికారిగా వనం భాస్కర్, సంయుక్త కార్యదర్శిగా నగేశ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహ్మద్ సయీదుద్దీన్, గౌరవ సలహాదారులుగా గంజి సత్తయ్య, శ్రీనివాస్, కార్యవర్గసభ్యులుగా అంకం వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రెడ్డి, జగదీశ్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి, వనం సంతోష్, రమేశ్‌కుమార్, గోపాల్, జ్ఞానేశ్వర్, విజయసింహారెడ్డి, జేమ్స్ మైకేల్, మల్లారెడ్డి, జైహింద్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రుద్ర నరసింహ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తానని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ రైల్వేస్‌స్టేషన్‌లో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(50)శంషాబాద్ రైల్వేస్టేషన్‌లో కొన్ని రోజులుగా అనారోగ్యంగా ఉంటూ శనివారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు ఆకుపచ్చ రంగు చొక్కా, బూడిద రంగు ప్యాంట్ ధరించి, 5.4 అడుగుల ఎత్తు ఉన్నట్లు పేర్కొన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

వనస్థలిపురం, మే 19 : సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీకి చెందిన రమేశ్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. రూ.1.5లక్షల చెక్కు మంజూరు కాగా ఆదివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సహాయం కోసం ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధిని పేదలకు వరంలాంటిదని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

ఉప్పల్, మే 19: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో బాగంగా ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం కుమారి అంజలి పెనుగొండ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో అలరించింది. తాండవ నృత్యకారి మూషిక వాహన, రుక్మిణి ప్రవేశం, బ్రహ్మాంజలి, పలుకే పంగారమాయెనే, పుష్పాంజలి, అలివేలు మంగ, కులుకగ నడవరో, నమశ్శివాయతే, గోవర్ధన గిరిధర, జతిస్వరం, చక్కని తల్లికి చాంగ్ భళా, కృష్ణ శబ్దం, గోవిందా గోవిందా అంశాలను నటీమణులు నిధి, సుధేష్ణ, వంశిక, సిరి, తనూజ మొదలైన వారు ప్రదర్శించారు.

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

సీఎస్‌సీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గ్రామీణ బ్యాంక్ అధికారులు

కందుకూరు, మే 19 : బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాష్ట్ర సీఎస్‌సీ హెడ్ సునీల్ కుమార్ తెలిపారు. కొత్తగూడ బ్రాంచ్ నుంచి భరత్ కుమార్ అనే నిరుద్యోగికి సీఎస్‌సీ (కామన్ సర్వీసు సెంటర్)కింద 35శాతం సబ్సిడీ కింద రూ. 10లక్షలు రుణం మంజూరు చేశారు. ఆదివారం సీఎస్‌సీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కింద మోడల్ సీఎస్‌సీ కేంద్రాలకు రుణం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. యువకులు ఆర్థికంగా ఎదగాలని కోరారు. 100 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇన్‌చార్జి హరిక్రిష్ణ, జిల్లా మేనేజరు రాజేశ్వర్, కొత్తగూడ బ్రాంచ్ మేనేజరు లవకుమార్, జిల్లా అధికారులు, బ్యాంక్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

సైదాబాద్, మే 19 : ప్రజలకు డ్రైనేజీ ఇబ్బందులు లేకుండా జలమండలి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే బలాల సూచించారు. అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని సపోటాబాగ్, మూమిడి రామయ్యనగర్ బస్తీల్లో జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా బస్తీల్లో తరుచూ డ్రైనేజీ ఇబ్బందులు వస్తున్నాయని స్థానికులు తన దృష్టికి తెచ్చారని, శ్వాశత పరిష్కారానికి జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ పైప్‌లైన్ల ఆధునీకరణకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డ్రైనేజీ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, అస్మాన్‌ఘడ్ జలమండలి డీజీఎం షీలారాణి తదితరులు పాల్గొన్నారు.

సపోటాబాగ్‌లో మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల

పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళి

నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కందుకూరు, మే 19 : పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాంచందర్ తెలిపారు. ఆదివారం వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పుచ్చల పల్లి సుందరయ్య చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక కుటుంబంలో జన్మించిన ఆయన పేదల అభ్యన్నతి కోసం కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలతో మమేకమై పోరాడిన త్యాగశీలి అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాస్,కమిటీ సభ్యులు బుట్టి బాల్‌రాజ్, అంకగాల్ల కుమార్, శేఖర్, సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

సాయిబాబా కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్బీనగర్ , మే 19: కొత్తపేట డివిజన్ సాయిబాబా కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. ఆదివారం కొత్తపేట డివిజన్ శ్రీ సాయిబాబా కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ పవన్‌కుమార్ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ కాలనీలో తాగునీటి సమస్యలతో పాటుగా పాత డ్రైనేజీ పైప్‌లైన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ పవన్‌కుమార్ జలమండలి అధికారులతో మాట్లాడి తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి సురేశ్ యాదవ్, రాజశేఖర్, వెంకటయ్య గౌడ్, సాయిరెడ్డి, శ్రీనివాస్‌రావు, అమర్‌తో పాటుగా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ప్రోత్సహిస్తాం

విద్యార్థులకు షూస్, టీషర్ట్స్‌అందజేస్తున్న నందు నాయక్

ఆర్కేపురం, మే 19 : పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో నందూ ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఎప్పుడు ముందుంటుందని చైర్మన్ నందు నాయక్ అన్నారు. క్రీడాకారులకు అకాడమీ ఆధ్వర్యంలో షూస్, టీషర్ట్స్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నందూనాయక్ మాట్లాడుతూ ప్రతిభకి పేదరికం అడ్డు కాకూడదనే ఆలోచనతో వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రతిభ ఉన్నా పేదరికంతో ఇబ్బంది పడే విద్యార్థుల వెన్నుతట్టి తమ వంతు సహాయం చేస్తూ అండగా నిలుస్తామన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

చిక్కడపల్లి, మే 19 : బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మవారిని ఆదివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ దర్శించుకొని పూజలు చేశారు. నాయకులు మల్కిరెడ్డి ముకుందర్‌రెడ్డి దంపతులు, ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్, చాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్తను తొలగించిన అధికారులు

మీర్‌పేట పెద్ద చెరువు కట్టపై చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

బడంగ్‌పేట, మే19: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పడకేసిన పారిశుధ్యం అనేను కథనం ఆదివారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితం కావడంతో మీర్‌పేట పారిశుధ్యం విభాగం ఎస్ఐ రమేశ్ దగ్గరుండి చెరువు కట్టలపై, రోడ్ల పై ఉన్న చెత్తను మున్సిపల్ సిబ్బందితో క్లీన్ చేయించారు. రోడ్ల పై చెత్త లేకుండా ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. రోడ్ల పై చెత్త వేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛ ఆటోలో మాత్రమే చెత్త వేయాలన్నారు. పారిశుధ్యం లోపించ కుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళా సమాజం కమిటీ ఎన్నిక

మహిళా సమాజం కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు

సైదాబాద్, మే 19 : మలక్‌పేట మహిళా సమాజం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మహిళా సమాజం అధ్యక్షురాలిగా వీఎస్. అనురాధ, ఉపాధ్యక్షులిగా సుబ్బలక్ష్మి, ప్రధాన కార్యదర్శి శిరీష, జాయింట్ సెక్రటరీగా వసుధ, జానకి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కల్పన, వాణి ఉడిపి, కో ఆర్డినేటర్లుగా బబిత, నీరజా చంద్ర, కోశాధికారి వాణి శ్రీభట్, కార్యనిర్వాహక సభ్యులుగా నళిని సూద్, రాధా జాగృతి, సౌమ్య, నాగలక్ష్మి, రేఖ, జ్ఞాన ప్రసూనాంబ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన అనురాధ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మలక్‌పేట మహిళా సమాజం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను కొనసాగించిన చరిత్ర ఉందని, అదే స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలను మొదలు పెడుతున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయంశక్తితో రాణించేందుకు అవసరమైన అంశాల్లో వారికి శిక్షణ తరగతులను నిర్వహించటానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

బడంగ్‌పేట, మే19: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలోని శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాలలో ఎప్‌సెట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సత్కరించారు. ఐఐటీలో 23 మంది, రాకేశ్, లోకేశ్ మంచి ర్యాంక్‌లు సాధించారని తెలిపారు.

రోడ్డు కబ్జా చేశారని ఆందోళన

ఆందోళన చేస్తున్న నేదునూరు గ్రామస్తులు

కందుకూరు, మే 19 : రోడ్డును కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు ఆందోళన చేశారు. మండల పరిధిలోని నేదునూరు గ్రామ పరిధిలోని నల్లోంబాయి భూమిలో విద్యుత్ శాఖ సిబ్బంది దాదాపుగా 700ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. బాటను కూడా కబ్జా చేస్తూ గ్రామస్తులను వెళ్లనీయకుండా చేయడంతో వారు ఆందోళనకు దిగారు. తమ పంట పొలాలకు తండాకు వెళ్లాలంటే దారి లేదని బాటను కబ్జా చేయడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు సర్వే చేసి హద్దులు చూపించే వరకు ఎలాంటి పనులు చేపట్టమని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

22 నుంచి బ్రహ్మోత్సవాలు

కందుకూరు, మే 19 : మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఊట్లపల్లిలో దేవుడి గుట్టపై గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలను ఈ నెల 22 నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నిర్వాహకులు లలిత లక్ష్మణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 22న గణపతి, శివ, నంది, సుబ్రమణ్య, ఆంజనేయ స్వామి పూజకార్యక్రమాలు, 23న దయం అభిషేకాలు,పూజలు , సుదర్శన హోమం నిర్వహించిన అనంతరం 1 గంటకు గణపతి పూజ, సుదర్శన హోమం దేవునిగుట్టపైన స్వామి వారి తిరు కల్యాణం, 24న పాతకాల పూజలు, హోమాలు, పూర్ణాహుతి, బలి, చక్రతీర్థం, ఆశీర్వచనం, కంకన యోచన, 25న సాయంత్రం అమ్మవారి బోనాలతో ముగుస్తాయన్నారు. చండీ ఉపాసకులు రాజుశర్మ ఆధ్వర్యంలో నిర్వహించు కల్యాణానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

వర్షపునీటి తరలింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మే 19 : ఇటీవల కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్‌లోని ఆంధ్రకేసరి నగర్, కమలా నగర్‌తోపాటు పలు కాలనీల్లో రోడ్లపై నిలిచిన వర్షపునీటిని తొలగించేందుకు అధికారులతో కలిసి కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైతే తప్ప ఇంట్లో నుంచి బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పై జాగ్రత్తగా ఉండాలన్నారు. హయత్‌నగర్ డివిజన్ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో డీఆర్ఎఫ్ కంట్రోల్ రూమ్ నంబర్ 90001 13667, ఏఈ చంద్రశేఖర్ నంబర్ 73373 64225, వర్క్ ఇన్‌స్పెక్టర్ నంబర్ 99899 77533, విద్యుత్ అధికారి నంబర్ 94901 53577, 94901 53588, సీవరేజీ సూపర్‌వైజర్ నంబర్ 79894 63445 లలో సంప్రదించాలని కోరారు.

వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఊరేగింపు

కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారిని ఊరేగిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

చంపాపేట, మే19: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతిలో భాగంగా చంపాపేట డివిజన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బచ్చు మహేశ్‌గుప్త తెలిపారు. చంపాపేట ఆర్యవైశ్య సంఘం కార్యాలయం వద్ద నుంచి చంపాపేట గాంధీ విగ్రహం వరకు మంగళ వాయిద్యాలతో మహిళలు ఎంతో ఉత్సాహంగా దాండియా ఆటలు ఆడుతూ అమ్మవారి ఊరేగింపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె రవీందర్ గుప్త, ప్రధాన కార్యదర్శి బచ్చు మహేశ్‌గుప్త, సహాయ కార్యదర్శి ఊరె మధుసూధన్‌గుప్త, అమావాస్య అన్నదాన కమిటీ అధ్యక్షుడు ఇడుకుల విజయనాథ్ గుప్త, కోశాధికారి రమణయ్య, సీనియర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు గుండ విజయ రాములు, ఎలకుర్తి జగన్‌గుప్త, చీకటిమల్ల లోకేశ్‌గుప్త, చిత్తలూరి నరేశ్, బిక్కుమాండ్ల మంజుల, మంజుల పాల్గొన్నారు.

25న అన్నమాచార్య జయంతి ఉత్సవాలు

అంబర్‌పేట, మే 19 : 32 వేల సంకీర్తనలు రచించిన తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవాలను ఈ నెల 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు శ్రీసాయి కృతి మ్యూజిక్ అకాడమమీ డైరెక్టర్ వసుధామూరి తెలిపారు. హైటెక్‌సిటీ, మాదాపూర్‌లోని శిల్పారామంలో సాయంత్రం 5 గంటల నుంచి జరిగే ఈ ఉత్సవాలకు నటుడు, మోటివేషన్ స్పీకర్ కేవీ ప్రదీప్, యాంకర్ సరస్వతి ప్రదీప్, డాన్సర్, నటీ ఆశ్రిత వేముగంటి నండూరి, మ్యూజిక్ డైరెక్టర్ డాక్టర్ జ్యోశ్యభట్ల తదితరులు అతిథులుగా విచ్చేస్తున్నారని చెప్పారు. ఆలిండియా రేడియో, దూరదర్శన్ కళాకారుడు లక్ష్మణమూర్తి పర్యవేక్షణలో 100 మందికిపైగా అన్నమయ్య కీర్తనల్లో ప్రత్యేకంగా శిక్షణ పొందుతున్నారన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

చర్లపల్లి,మే19:భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు సీపీఎం నాయకులు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, కృష్ణాజిల్లా సీఐటీయూ కార్యదర్శి శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని సీపీఎం కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కాప్రా సర్కిల్ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం సీపీఎం నాయకులు గొడుగు యాదగిరిరావు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, కేకే.ప్రసాద్, దేవిరెడ్డి, శారదలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాథోడ్ సంతోష్, పీబీ.చారి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, సీహెచ్.ప్రసాద్, గణేశ్, కొండల్‌రెడ్డి, కేవీ.చారి, గౌసియా, శారద, పోతురాజు, శివన్నారాయణ, రామ్మోహన్‌రావు, రుక్కయ్య, దేవిరెడ్డి, శివ రామకృష్ణ, పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

యోగా, స్కేటింగ్ పోటీల్లో చిన్నారుల ప్రతిభ

చంపాపేట, మే19: అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన యోగా, స్కేటింగ్ క్రీడల పోటీల్లో హైదరాబాద్ నగరానికి చెందిన చిచ్చర పిడుగులు ఉత్తమ ప్రతిభ చాటారు. ఇటీవల ఖాట్మాండ్, నేపాల్ దేశాల్లో దీపక్ కటారియా సుష్మితరాయ్, యోగా నరేశ్ సారథ్యంలో ఇండో-నేపాల్ అంతర్జాతీయ యోగా, స్కేటింగ్ చాంపియన్ షిప్ అండర్ 10 బాలికల విభాగానికి నిర్వహించిన పోటీల్లో ఎల్బీనగర్ నియోజక వర్గం, చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ దుర్గానగర్ కాలనీకి చెందిన సుబ్బూరు సందీప్‌కుమార్ పుష్పలత దంపతుల కుమార్తె ఖుషాలి వర్మ, బాలుర విభాగంలో కుమారుడు సుబ్బూరు ఖవీశ్ వర్మ ఉత్తమ ప్రతిభను కనబరిచారు, వీరిద్దరు వేర్వేరుగా స్కేటింగ్, యోగాలో విజయం సాధించి స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, మే 19: నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియా గాంధీనగర్ ఫేజ్1 నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. సోనియాగాంధీనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం కాలనీ నూతన కమిటీ సభ్యులు శ్యామల భిక్షపతి, పలుగుల గోపాల్, తాండ్ర యాదగిరి, మైలారం బాల్‌నర్సింహ, రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పావనీమణిపాల్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, నాయకులు మహేశ్ గౌడ్, మల్లేశ్, హరినాయక్, పద్మారెడ్డి, సీతారామిరెడ్డి, రాములు యాద వ్, మహేందర్, బాల్‌నర్సింహగౌడ్, సిద్దుగౌడ్, దామోదర్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.